


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు 05




## ఒకే చోట జిల్లా ప్రజలకు

# అన్ని రకాల న్యాయ సేవలు



- కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషం
- 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలి
- శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుంది
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్





**మంచిర్యాలప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

## ఓటు చోరికి పాల్పడి బిజెపి కేంద్రంలో

# అధికారం చేపట్టింది

### గడ్డం వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్,అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్** గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరికి పాల్పడి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. ఓటు చోరిపై ప్రజాభిప్రాయ సేకరణలో బాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజల నుండి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లేని ఓట్లను సృష్టించి బీజేపీ పార్టీకి అనుకూలంగా ఓట్లను మార్చుకొని అధికారంలో వచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాల్సి అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థాగత ఎన్నికలలో ఓటు అనేది చోరికి పాల్పడకుండా ఎన్నిక సంఘం సరైన ప్రణాళికను సిద్దం చేయాలని డిమాండ్ చేశారు. ఓటు అనే ఆయుధాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ ఛైర్మన్ జంగం కళ, వైస్ ఛైర్మన్ సాగర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్,గొపతి రాజయ్య,శ్రీనివాస్,గోపు రాజం, మహిళ నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.సి రిజర్వేషన్ల పై ప్రజలను

## తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** బీసీ కోటాపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణల పై ఖానాపూర్ ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు ఏర్పాటు చేసి, మాట్లాడారు, బిసి రిజర్వేషన్ల పై బిఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టించి, స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు చేస్తున్న దుష్ప్రచారం అని అన్నారు. ( మిగితా...2లో )

# బోథ్ పట్టణాన్ని

## అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తాను

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్: అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్:** బోథ్ మండల కేంద్రంను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం ఆయన బోథ్ లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా బోథ్ పట్టణంలోని కూడళ్లను, వీధులను నాయకులు, రహదారులు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి బోథ్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు కాలనీల్లో గల బీడీ కార్మికులు, స్థానికులతో ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోథ్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని, ( మిగితా...2లో )

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### - జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి



**రెబ్బెన, అక్టోబర్ 11,సూర్య మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. సమాచార హక్కుచట్టం వారోత్సవాల సందర్భంగా శనివారం గోలేటి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిఎం మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం చేసిన చట్టం ( మిగితా...2లో )

# ఒకే చోట జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయ సేవలు

- కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషం
- 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలి
- శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుంది
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**మొదటి పేజీ తరువాయి...**



అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని, కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి, పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కోర్టు, వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం, స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తాను

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**మొదటి పేజీ తరువాయి..**

సమస్యలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో తాను పట్టణంలోని అన్ని కాలనీల్లో గల రోడ్లను స్వయంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. పట్టణ సందర్శన అనంతరం బోథ్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశంను నిర్వహించారు. రూ.10 కోట్లతో త్వరలోనే రోడ్లు నిర్మిస్తామని,రూ.18 కోట్లతో సెంట్రల్ లైటింగ్‌తో సుందరీకరణ కొరకు సైతం పాటుపడతమన్నారు. అన్ని కూడళ్ళ రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, రానున్న రోజుల్లో కచ్చితంగా మోడల్ బోథ్‌గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. డిగ్రీ కాలేజి కొరకు సైతం ప్రభుత్వంతో కొట్లాడుతున్నామని, ఫైర్ స్టేషన్ కొరకు సైతం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని అన్నారు. ఎలక్షన్ల సమయంలోనే రాజకీయమని తర్వాత అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అరవింద్, ధర్మేందర్, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి

### .....టీజీవీపీజి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని టీజీవీపీ కోరింది ఆదిలాబాద్ జిల్లా లోశనివారం ఆదిలాబాద్. సంఘ భవనం లో రిక్షా కాలనిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి ,ఆదిలాబాద్ వరంగల్ ఖమ్మం, జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800 కు ఐ యు డి ఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300 కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200 కు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యధావిదంగా కొనసాగిస్తున్నారు.గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు.ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు.గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆదిలాబాద్ పట్టణ కన్వీనర్ వెంకట్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బోథ్ నియోజకవర్గ సతీష్ బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గొర్ల నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




### బి.సి రిజర్వేషన్ల పై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న

## బిఆర్ఎస్ పార్టీ

**మొదటి పేజీ తరువాయి..**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతో ఎన్నికలకు ముందు , కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 42% రిజర్వేషన్ల నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. సామాజిక న్యాయం కోసం తీసుకున్న ధైర్యమైన నిర్ణయం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు న్యాయం చేయడానికి ఒక్క అడుగు కూడా వేయలేదు అని అన్నారు.బీసీల రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతుంది అని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన ప్రతి అడ్డంకిని అధిగమించి, బీసీలకు సరైన హక్కు అందేలా కృషి చేస్తున్నది అని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, న్యాయ బద్దంగా రిజర్వేషన్లు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయనంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాష,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్,నాయకులు జంగిలి శంకర్, శెట్టి శ్యామ్,షౌకత్ పాషా,మదిరే సత్యనారాయణ, లక్ష్మీ పతి,ముషీర్ , బి రాజేందర్, కొల శ్రీనివాస్, చరణ్,గాజుల గంగన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీ కొన్న బైక్ .. ఒకరికి తీవ్ర గాయాలు

**సోన్, అక్టోబర్ 11 సూర్యం మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద కారును ఢీకొన్న బైకు .. వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు,



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూ పోచంపాడు గ్రామం మెండోరా మండలం జిల్లా నిజాంబాద్ కు చెందిన కాంబ్లే సూర్యకాంత్ తన ద్విచక్ర వాహనంపై పోచంపాడు నుండి నిర్మల్ వైపు వస్తున్నాడు. అదే సమయంలో నిర్మల్ నుండి నిజామాబాద్ వెళ్తున్న కారు ను మాదాపూర్ ఎక్స్ రోడ్ వద్ద బైక్ కారును ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనదారుడు కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు, పోలీసులు నిర్మల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నిర్మల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు. సూర్యకాంత్ అన్న చంద్రకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ ప్రశాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కే గోపి శనివారం తెలిపారు.

### సమాచార హక్కు చట్టం

## సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### - జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

సమాచార హక్కు చట్టం అన్నారు. చట్టాన్ని సమాజ ప్రయోజనాలకు మాత్రమే వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. వ్యక్తుల వ్యక్తిగత సమాచారం, దేశ రక్షణ రహస్యాల విషయంలో చట్టం ద్వారా సమాచారాన్ని పొందలేరని చెప్పారు. చట్టాన్ని సద్వినియోగం చేసుకుంటే సత్ఫలితాలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కిరణ్, ఏరియా అధికారుల సంఘం అద్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

క్రీడల్లో గెలుపోటములు సహజం కానీ వాటిని పట్టించుకోకుండా నిరంతరం



సాధన చేసే వారికి ఓటముండదని బెల్లంపల్లి ఏరియా ఎస్టేట్ అధికారి వి. సాగర్ అన్నారు. శనివారం గోలేటి లోని భీమన్న మైదానంలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ 92వ వార్షిక క్రీడ లలో భాగంగా డిపార్ట్మెంటల్ బాస్కెట్ బాల్ పోటీలను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆట ఆడిన శారీరక ధారుడ్యంకు సమానంగా మానసికంగా పరిపక్వత ముఖ్యమన్నారు. ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి లో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో బాస్కెట్ బాల్ పోటీలో ఖైగిగుర పిఓ జట్టు పై ఎస్ఓ టు జిఎం జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చంద్రశేఖర్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆధునిక టెక్నాలజీ పద్ధతి ద్వారా

### కోల్పోయిన ఫోనును అందించడం జరిగింది

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలో నివాసం ఉండే పురుషోత్తం గంగులు యాదవ్ (జర్నలిస్ట్) జూలై నెలలో తన యొక్క మొబైల్ ప్రయాణం చేస్తున్నా సమయంలో ఎక్కడో పడిపోయినదని ఆన్లైన్ లో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదు ఆధారంగా అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా మొబైల్ యొక్క ప్రస్తుత స్థితిని, మొబైల్ ఉన్నటువంటి ప్రదేశాన్ని సిఈఐఆర్ ద్వారా కనుక్కొని, అట్టి మొబైల్ ను స్వాధీనం చేసుకోని, ఈ రోజున బాధితుడికి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి రాజశేఖర్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్లు ఓంకార్, అఖిల్ పాల్గొన్నారు.




# హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం

**- సింగరేణిలో లభించిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ రకం ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్ ప్రారంభించిన సీఎండీ ఎన్.బలరామ్, బిర్లా సైన్స్ సెంటర్ చైర్ పర్సన్ నిర్మల బిర్లా.**

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, జి.పి. బిర్లా పురావస్తు, ఖగోళ మరియు వైజ్ఞానిక సంస్థ చైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్టు గనిలో మైనింగ్



కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని, ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునఃప్రతిష్ఠించామనీ, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామని తెలియజేశారు.



## నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయి అంటే...

రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6వేల సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం సంబరాలు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని గాంధీనగర్, తిమ్మాపూర్ 2 అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పోషణ మాసం సంబరాల్లో పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లులకు పోషకాహారం యొక్క విలువలను అంగన్వాడి టీచర్లు మానస, వెంకటమ్మ వివరించినారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహార భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది రమేష్, లావణ్య, ఆశా వర్కర్ గంగమణి, ఆయా నర్సమ్మ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## యువకుని ఆత్మహత్య

**లక్షెట్టిపేట, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని దౌడేపల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావిలో పడి



దండేపల్లి మండలం కోర్విచెల్మా గ్రామానికి చెందిన సౌటేపల్లి మౌళి అనే 32 సంవత్సరాల యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుడు రోజు మాదిరిగా శనివారం ఉదయం 4గంటలకు తన భార్య తో వాకింగ్ వెళ్తానని చెప్పి వెళ్ళాడు. ఉదయం 8 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని జాడకోసం వెతకాగా దౌడేపల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావి దగ్గర బైక్ పెట్టి వ్యవసాయ బావివద్ద చెప్పులు సెల్ ఫోన్ పెట్టి ఉన్నాయని తెలియడంతో బావిలో వెతకాగా మృత దేహం లభ్యం అయింది. మృత్తునికి ఆర్థిక ఇబ్బధులతో ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని అతని తండ్రి లచ్చన్న పిర్యాదు చేయగా కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. మృత్తునికి భార్య సంజన 10 నెలల వయస్సు గల జయరాం అనే కొడుకు ఉన్నాడు.

## ఒడ్డేవాడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ లోని తిమ్మాపూర్ ఒడ్డే వాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత ఏర్పడకుండా ఆకుకూరలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీనుకోవాలన్నారు. ఇందులో సిబ్బంది గీత రాణి, అనసూయ, మౌనిక, పద్మ, నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధికి కృషి: డీఆర్డీవో

**మామడ,సూర్య మేజర్ న్యూస్:** పర్యటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అన్నారు. జిల్లా పర్యాటక ప్రాంతాల డాక్యుమెంటరీ కోసం మామడ మండలం లింగాపూర్లోని పోనికి వనాన్ని సందర్శించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యాటక ప్రాంతాలను గుర్తిస్తున్నామన్నారు.



# ఓటు చోరీ ఆపుదాం

**- ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం**

**- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

బీజేపీ ఓట్ల దొంగతనాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన “ఓటు చోరి సంతకాల సేకరణ ప్రచార” కార్యక్రమాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఘనంగా ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ డిక్లరేషన్ ను సంతకాల ద్వారా తెలియజేయడానికి క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్య పరిచి సంతకాలు సేకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయనంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాష, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి శంకర్, పొద్దుటురి సతీశ్ రెడ్డి,స్వప్నిల్ రెడ్డి,తులలా శంకర్,శెట్టి శ్యామ్,షౌకత్ పాషా,మదిరే సత్యనారాయణ, లక్ష్మీ పతి, ముషీర్,రాజేందర్,చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు కారకులైన అందరిని శిక్షించాలి

**నెన్నెల ,సూర్య మేజర్ న్యూస్**

వేమనపల్లి మండల బిజెపి అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య కు కారుకులైన అందరిని శిక్షించాలని బిజెపి నెన్నెల మండలధ్యక్షుడు అంగలి శేఖర్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని టీ రోడ్డుపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు మాట్లాడుతూ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కు సంబంధించిన ప్రతి ఒక్కరిని శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు. స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ ఆగడాలకు అడ్డు లేకుండా పోతుందని ఆరోపించాడు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్ల రాజేందర్, కౌన్సిల్ మెంబర్ కోట వంశీ, మండల మాజీ అధ్యక్షుడు శైలేందర్ సింగ్, మండల ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్, అద్దర పెల్లి సతీష్, మండల జనరల్ సెక్రెటరీ లింగంపల్లి మహేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుల అరెస్టు

## - 100 గ్రాముల గంజాయి స్వాధీనం




**మందమర్రి, అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

నిషేధిత 100 గ్రాముల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ముగ్గురు యువకులు కాగజ్ నగర్ నుండి గంజాయిని అక్రమంగా తీసుకువస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు, తమ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా హెూండా డియో స్కూటీ (టిజి19ఏ3932) పై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా వాహనాన్ని తనిఖీ చేయగా 100 గ్రాముల ఎండిన గంజాయి లభించిందని గంజాయిని స్వాధీనం చేసుకుని గంజాయిని తరలిస్తున్న పొన్నారం గ్రామానికి చెందిన ఏల్పుల వర్షిత్, అదిలపేటకు చెందిన వేల్పుల రాహుల్, నస్పూర్ కు చెందిన ఐత మనిదీప్ లను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితులు కాగజ్ నగర్ కి చెందిన వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి, ఈ ప్రాంతంలో అమ్మడానికి, వారి వ్యక్తిగత వినియోగానికి తీసుకొస్తుండగా పట్టుకున్నామన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వీరు ఈ నేరాలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారని వివరించారు. కాగా గంజాయి నిందితులను చాక చక్యంగా పట్టుకున్న పట్టణ ఎస్ఐ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుళ్లు రాము, రాజేశ్వరరావు, సయ్యద్ మహమ్మద్ లను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## బీజేపీ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం,
## కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 11,సూర్య మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆత్మహత్యకు కారకులు అయిన కాంగ్రెస్ నాయకులను, అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు గాజుల ముఖేష్ గౌడ్,అమిరిశెట్టి రాజుకుమార్,పల్లి రాకేష్,ఆకుల అశోక్ వర్ధన్ మాట్లాడుతూ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ మృతికి




కారకులైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను,వారి ఒత్తిడి లకు తలొగ్గి అక్రమంగా కేసు నమోదు చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను చేయని తప్పుకు అక్రమంగా తనపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని మానసికక్షోభకు గురై మధుకర్ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాడులు,అక్రమ కేసులు ప్రతిపక్ష పార్టీలపై నమోదు చేయడం జరుగుతుందని,ప్రజలన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఏటా మధుకర్ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించి వారి కుటుంబానికి అండగా నిలిచి వారి ఆత్మహత్య కారకలేనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను తక్షణమే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని వారు డిమాండ్ చేశారు. గతంలో మంచిర్యాల నియోజకవర్గంలో కూడా ఇలాంటి దాడులకు పాల్పడితే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్,జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అధికారం శాశ్వతం కాదని అధికార మదంతో, అధికారమే శాశ్వతం అనే భ్రమలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.తెలంగాణలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని పేర్కొన్నారు.ఏటా మధుకర్ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని,వారి మృతికి కారకులైన వారిని శిక్షించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు గొర్రె చక్రవర్తి, శ్రీరాంపూర్ జోన అధ్యక్షులు సత్రం రమేష్, హాజీపూర్ మండల అధ్యక్షులు స్వామి రెడ్డి,భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో రైళ్ళు నిలపాలని మంత్రికి వినతి

**మందమర్రి, అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి రైల్వే స్టేషన్‌లో పలు రైళ్ళను నిలిపి పట్టణ ప్రయాణికులకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించాలని లెదర్ పార్కు సాధన చర్మకార



ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయకుమార్ కోరారు. ఈ మేరకు పట్టణ పర్యటనకు వచ్చిన రాష్ట్ర కార్మిక గనులు ఉపాధి శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామికి శనివారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ రైల్వే స్టేషన్లో రామగిరి, సింగరేణి కాగజ్ నగర్ - సికింద్రాబాద్ మధ్య నడిచే కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు పట్టణ రైల్వే స్టేషన్‌లో నిలపాలని కోరారు.పట్టణంలో రైళ్ల హాల్టింగ్ లేకపోవడం వల్ల ప్రజలు బెల్లంపల్లి మంచిర్యాలకు వెళ్లి ప్రయాణం చేయాల్సి వస్తుందని అంతే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పట్టణ మార్కెట్ లోని ఆర్టీసీ బస్టాండ్ కు బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి వయా బి జోన్ మీదుగా మందమర్రి మార్కెట్ కు అక్కడి నుండి సండ్రోన్ పల్లి, సారంగపల్లి, తుర్కపల్లి,ఆదిల్ పేట్,పొన్నారం,గుడిపల్లి, జెండా వెంకటాపూర్‌ల మీదుగా కాన్కూర్ వరకు తిరిగి మందమర్రి మార్కెట్ కు వచ్చి బి జోన్ మీదుగా మంచిర్యాల చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని అంతే కాకుండా మందమర్రి మార్కెట్, సారంగ పల్లి, ఆదిల్ పేట, జెండా వెంకటాపూర్, శ్రావణ్ పల్లి, మామిడిగట్టు, అవడం వరకు కొన్ని ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు.బస్సు సౌకర్యం కల్పించడం మూలంగా గ్రామీణులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. పట్టణంలోని లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి బిల్డింగ్ మరమ్మతులు చేసి రంగులు వేయించాలని, నూతన బిల్డింగ్ నిర్మాణం చేయించాలని, హైదరాబాద్ గచ్చిబౌలి హెడ్ ఆఫీస్ లో బూట్లు కుట్టే వందల మిషన్లు వృధాగా పడి ఉన్నాయని 40 మిషన్లు ఏర్పాటు చేస్తే సుమారు 400 మందికి ఉపాధి దొరుకుతుందని, స్కూల్ బూట్లు, లేడీస్ బ్యాగ్స్, పర్సులు, బెల్టులు, స్కూల్ బ్యాగ్స్ తయారు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన వస్తువులను ఆర్డర్ ఇప్పించడం ద్వారా వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## ఓట్ల చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ
### - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, అక్టోబర్ 11,సూర్య మేజర్ న్యూస్ :**

దేశంలో పెద్ద ఎత్తున ఓట్ల చోరీకి పాల్పడి కేంద్రంలో భాజపా మూడోసారి అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో శనివారం ఓట్ చోరీ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ పై పూర్తి ఆధారాలతో వివరాలు బయట పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఓట్ చోరీ విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను తొలగించడమే కాకుండా



బిజెపికి అనుకూలంగా ఉన్న చోట నూతన ఓటర్లను చేరుస్తూ ఓట్ చోరీ కి పాల్పడుతున్నారని, ఎన్నికల కమిషన్ భాజాపాకు అనుబంధ సంఘంలో పనిచేస్తుందని ఆయన విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టారని కోరారు. బ్యాలెట్ పద్ధతిన ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు ఓట్ చోరీ కి వ్యతిరేకంగా సంతకాలు చేసిన పత్రాలను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమైన
### - జోనల్ లెవెల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జోనల్ లెవెల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభించిన డాక్టర్ జి చంద్రశేఖర్



రెడ్డి, చీఫ్ కమిషనర్ స్టేట్ ఇన్ఫర్మేషన్, ఆర్ టీ ఐ యాక్ట్ తెలంగాణ, శర్వానన్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బాసర సర్కిల్. ఈ క్రీడా పోటీల్లో నిర్మల్ నిజామాబాద్, ఆదిలాబాద్ జగిత్యాల జిల్లాలకు సంబంధించిన సుమారు 350 క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రికెట్ వాలీబాల్ కబడ్డీ రన్నింగ్ వాకింగ్ చెస్ లాంగ్ జంప్ షార్ట్ పుట్ క్యారమ్స్, జావలిన్ త్రో తదితర క్రీడలు నిర్వహించబడుతున్నవి. ఈ కార్యక్రమంలో వికాస్ మీనా డిఎఫ్ఓ నిజామాబాద్, రేవంత్ చంద్ర ఎఫ్ డి ఓ ఆదిలాబాద్, నాగిని భాను డిఎఫ్ఓ నిర్మల్, కుమారి చిన్న ఎఫ్ డి ఓ ఆదిలాబాద్, సుధాకర్ ఎఫ్ డి ఓ నిజామాబాద్, శివకుమార్ ఎఫ్డిఓ ఎఫ్ ఎస్పీ నిర్మల్, నాలుగు జిల్లాల అటవీ క్షేత్ర అధికారులు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**భైంసా టౌన్,అక్టోబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాల 7వ తరగతి విద్యార్థులు సాంఘికశాస్త్రంలోని విషయంలో వివిధ రకాల ప్రజల జీవన విధానాన్ని ప్రత్యక్షంగా



తెలుసుకోవడానికి (ఫీల్డ్ ట్రిప్స్)చేపట్టారు.చేపలు పట్టె వారి వద్దకు వెళ్లి చేపలు పట్టే విధానం,చేపల రకాలు,వారి కుటుంబ జీవన విధానం,వారు నివసించే గృహాలను పరిశీలించి అనేక సమాచారం సేకరించి ప్రత్యేక అనుభవాన్ని పొందారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి మాటలు లెక్క చేయని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం
### -జీతమేమో అంతంత మాత్రాన పని ఏమో ఎక్కువ ఇది భైంసా పరిధిలో ఉన్న ప్రైవేట్ టీచర్ల పరిస్థితి -ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్న విద్యాధికారులు -భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ)జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్

భైంసా టౌన్,అక్టోబర్ 11,సూర్య మేజర్ న్యూస్

భైంసా డివిజన్ పరిధిలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ రెండవ శనివారం సెలవు దినాన్ని లెక్క చేయకుండా బడులు నడుపుతున్నారనీ (యుఎస్ఎఫ్ఐ)జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ అన్నారు.అలాగే స్కూల్స్ బంద్ ఉంచాలని జిల్లా,మండల విద్యశాఖ అధికారులు నోటిస్ జారీ చేసిన ఏ మాత్రం ప్రభుత్వ ఆదేశాలు లెక్క చేయకుండా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు టీచర్స్ శ్రమ దోపిడీ చేయడం ఎంత వరకు సమాంజసం అని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పవార్ నీలేష్,దత్తహరి,రాజు తదితరులు పాల్గొన్నారు.



# టీబీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం డీటీసీఓ డాక్టర్ సుమలత

**ఉట్నూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**
నార్నూర్ మండలం: మండలం లోని జీపీ మార్ఫుగూడలోని టీబీ రహిత సమాజానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని డీటీసీఓ డాక్టర్ సుమలత అన్నారు. శుక్రవారం మండలంలోని మార్ఫుగూడ దేవుపాటర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించి టీబీ వ్యాధి పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరికైన టీబీ వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఒకవేళ టీబీ ఉన్నట్టు నిర్ధారణ



అయితే వైద్యుల సూచన మేరకు వైద్య సలహాలతో పాటు ఉచితంగా పంపిణీ చేసే మందులను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఎవరు కూడా టీబీ వ్యాధి పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, పి ఎం డి టి టి బి జిల్లా కోఆర్డినేటర్ సుదర్శన్, హెల్త్ సూపర్వైజర్ చౌహాన్ చరణ్ దాస్, ఎస్ టి ఎస్ లక్ష్మణ్ (ఎం ఎల్ హెచ్ పి) ప్రియంక,, ఏఎన్ఎం విమల ఆడే దినేష్, అంగన్వాడీ టీచర్ వత్సల. ఆశా కార్యకర్తలు, సరిత, భోజ్జు, బాగు బాయి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి పునఃప్రారంభం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**
2వ సాధారణ జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎన్నికల నిర్వహణ కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా కొనసాగించబడుతుందని అభిలాష అభినవ్




శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు, అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, విజ్ఞప్తులను నేరుగా అధికారుల సమక్షంలో సమర్పించుకోవచ్చని చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ముఖ్య వేదికగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## పాడె మోసిన సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.

**కాగజ్నగర్ ,అక్టోబర్ 11 ,సూర్య మేజర్ న్యూస్:**
వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఏటా మధుకర్ నిన్న ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.శనివారం రోజు బిజెపి పార్టీకి చెందిన సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మృతుని నివాసానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి, మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు.అంతకుముందు మీడియాతో ఆయన మాట్లాడుతూ ఏటా మధుకర్ మృతి భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని, ఆయనను ఆత్మహత్యకు పురిగొల్పిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు నాయకులపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని విమర్శించారు. మధుకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నివాళులు అర్పించిన వారిలో మంచిర్యాల జిల్లా భాజపా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఎమ్మాజి, దుర్గం అశోక్, గోమాసే శ్రీనివాస్, బెల్లంపల్లి మాజీ శాసన సభ్యురాలు ఏ. శ్రీదేవి, మెట్టుపల్లి జయరాం రావు, బియ్యాల సతీష్ రావు,దుర్గం ఎల్లయ్య, పట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మిస్తూ.. రాజకీయ డ్రామా - రాజకీయంగా బీసీలను ఎదగకుండా అడ్డుపడుతున్నారు - స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి - రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలి- జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్,

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఈనెల 14న చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడారు. అగ్ర కులాలు వారు ఓర్వలేక హైకోర్టులో కేసు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్




ప్రభుత్వం బీసీలను నమ్మిస్తూ.. రాజకీయ డ్రామా చేస్తుందని మండిపడ్డారు. రాజకీయంగా బీసీలను ఎదగకుండా అడ్డుపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా వెనుకకు నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, బంద్ లు పాటిస్తూ. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో బీసీ సంఘం జాతీయ నాయకులు అప్క గజేందర్ యాదవ్, బీసీ నాయకులు అనుముల భాస్కర్, డాక్టర్ కత్తి కిరణ్, కిషన్ , అశోక్ నాయక్ , ప్రశాంత్ , శివాజీ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**
బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో ష్యూర్ ఎన్జీవో




ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. వారికి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్డ్ లైన్, ఐసీపీఎస్, ష్యూర్ ఎన్జీవో పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు ఎవరికి భయపడకుండా డయల్ 1098,100 నంబర్లకు కాల్ చేయాలన్నారు. అనంతరం జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ బాలిక సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం బాగుందన్నారు. అనంతరం బాలికలతో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, క్రీడా పాఠశాలకోచ్ కబిర్ దాస్, డిసిపియు కౌన్సిలర్ పద్మ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ వెంకటేష్, ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్వైజరలు కిరణ్, సౌజన్యలు పాల్గొన్నారు.

## సిద్ధాంతాలే ఊపిరి, దేశ సేవే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్

**కడెం, అక్టోబర్ 11,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్ )శతజయంతి ఉత్సవాలు కడెం మండల కేంద్రంలోని రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి మోతే మహేందర్ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలుగా హిందూ సంఘటన ద్వారా



ఈ దేశాన్ని జగద్గురు స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తుంది అని అన్నారు . హిందువులంతా భేద భావాలు విడిచి, సామాజిక సామరస్యత, కుటుంబ జీవన, విలువలు స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి కుటుంబంలో పాటించాలని అన్నారు. అందరూ సమాజా హితం కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇందులో పలువురు పాల్గొన్నారు.

## ఆకాతాయి ల అట కట్టించిన షి టీమ్

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల పోలిస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్,మినీ బస్టాప్ల వద్ద వెకిలి



చేష్టలు చేస్తున్న నలుగురు ఆకతాయిలను మంచిర్యాల షి టీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగింది అని మంచిర్యాల షి టీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు.ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100,రామగుండం షీటీం నెంబర్ 6303923700 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చును అన్నారు.

## బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధితో ఉన్నాం - బిజెపి బిఆర్ఎస్‌లు కోర్టులో కేసులు వేయించారు

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 11 సూర్య మేజర్ న్యూస్**
బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని, బిజెపి బిఆర్ఎస్ పార్టీలు వారి అనుచరులతో కోర్టులో కేసులు వేయించినారని కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ అన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం బీసీలు అందరూ ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చినారు. పార్టీలు పక్కనపెట్టి బీసీలు ఏకమైతేనే బీసీ రిజర్వేషన్ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ ఎంపిటిసి బండారి రవీందర్, ఖానాపూర్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ పాషా నాయకులు షబ్బీర్ పాష జంగిలి శంకర్,శెట్టి శ్యామ్, ఆసిఫ్ అలీ శోభన్ బాబు, బాస రాజేందర్, మధిరే సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన సతీష్ రెడ్డి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా, కడెం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నేత పొద్దుటూరి సతీష్ రెడ్డి నిర్మల్ జిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి దరఖాస్తును డీసీసీ కార్యాలయంలో సిబ్బందికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ యువతకు మరింత ప్రాధాన్యత ఇస్తే, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తాను అని, గ్రామస్థాయి వరకు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు ప్రయత్నిస్తాను అని తెలిపారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండుగుల యాదగిరి పాల్గొన్నారు.

## కొడుకుల, తండ్రిల పేదల కష్టాలు తీరుస్తున్న ఎమ్మెల్యే - కృతజ్ఞతలు తెలిపిన పేదింటి అమ్మ, కూతుళ్లు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శనివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల వివిధ కారణాల వలన మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధలో భాగస్వామిగా నిలిచారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు. మార్గ మధ్యలో గతంలో ఎమ్మెల్యే టెంకాయ కొట్టి ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు కన్పించగా, ఆ ఇంట్లోకి వెళ్లి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించారు. అనంతరం ఆ ఇంటి కుటుంబ సభ్యులతో మాట్లాడి, నిర్మాణ పనుల పురోగతిపై మరియు వారికి ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సకాలం లో బిల్లులు వచ్చే విదంగా చర్యలు తీసుకుంటామని, గూడు లేని పేదలకు తన చేతులతో ప్రారంభించిన ఇల్లు, వేగంగా పూర్తి అయే దశ వరకు చేరడం చూసి, చాలా సంతోషంగా ఉందని గృహ ప్రవేశానికి వస్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధురాలైన మహిళ ఎమ్మెల్యేని కలిసి నా ఇద్దరు కుతుర్లకి మీ కృషి వలన ఇల్లు వచ్చిందని, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆప్యాయంగా మీరు నా కొడుకు లాగా మమ్మల్ని అదుకున్నారంటూ భావోద్వేగానికి లోనయ్యింది. ఎమ్మెల్యే వెంట తోట సత్యం, దయానంద్, రాజుర సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు ఉన్నారు.